
## రూ.74 కోట్ల ఆదాయం..

జిల్లాలో మైనింగ్ లీజులైన పెద్ద తరహా, చిన్న తర హా గనుల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం రూ.113 కోట్ల రెవెన్యూ వస్తుందని అంచనా వేయగా ఇప్పటివరకు రూ.74 కోట్ల ఆదాయం మాత్రమే ఖజానాకు చేరింది. అయితే గతేడాది గనుల లీజుల ద్వారా రూ. 115.20 కోట్ల ఆదాయం రావడం గమనార్హం. అయితే ఈ-వేలం విధానాన్ని అమల్లోకి తీసుకొస్తే మరింత ఆదాయం సమకూరే అవకాశమున్నది. జిల్లాలోని పెద్దేముల్, మర్పల్లి, వికారాబాద్, పరిగి మండలాల్లో 610 హెక్టార్ల విస్తీర్ణంలో 40 ఎర్రమట్టి గనులున్నాయి. అదేవిధంగా తాండూరు మండలంలో 100 హెక్టార్ల విస్తీర్ణంలో 160 నాపరాయి గనులున్నాయి. పెద్దేముల్, మర్పల్లి, ధారూరు మండలాల్లో 41 హెక్టార్ల విస్తీర్ణంలో 65 సుద్దగనులు, వికారాబాద్, దోమ మండలాల్లో 86 హెక్టార్లలో 34 కంకర గనులున్నాయి. తాండూరు మండలంలో 12 హెక్టార్లలో 6 గ్రానైట్ గనులతోపాటు దోమ మండలంలో 76 హెక్టార్లలో 6 పలుగురాళ్ల గనులున్నాయి.


పరిగి మండలంలో ఉన్న ఎర్రమట్టి గనులు

# పెండింగ్‌లోనే..
# గనుల ఈ-వేలం..

- ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూపులు
- లీజుకిచ్చే విధానంతో ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం
- అనుమతిలేని ప్రాంతాల్లో అక్రమంగా గనుల తవ్వకాలు, సర్కారుకు రూ.కోట్లలో నష్టం
- ప్రస్తుతం ఏడాదికి చిన్న, పెద్ద తరహా గనుల వల్ల రూ.74 కోట్ల ఆదాయం
- మంజూరుకాని గనుల తవ్వకాల అనుమతులు
- జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో వెయ్యికిపైగా దరఖాస్తులు

### ప్రభుత్వం నుంచి నిర్ణయం రావాల్సి ఉన్నది

గనుల ఈ-వేలం విధానానికి సంబంధించి జిల్లా యంత్రాంగం అవసరమైన కసరత్తు పూ ర్తి చేసి ప్రభుత్వానికి అందజేసింది. ప్రభుత్వం నుంచి నిర్ణయం రావాల్సి ఉన్నది. ఈ-వేలం విధానానికి సంబంధించి డీజీపీఎస్ మ్యాపులను సిద్ధం చేయడంతోపాటు రెవెన్యూ శాఖ నుంచి ఎన్‌వోసీలను కూడా సేకరించం. గను ల లీజు గడువు పూర్తైనప్పటికీ రెన్యువల్ చేసుకోకుండా అక్రమంగా గనులను తవ్వుతున్న ట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. త్వరలోనే తనిఖీలు నిర్వహించి, తగు చర్యలు తీసుకుంటాం.

**- జాకబ్, వికారాబాద్ జిల్లా గనుల శాఖ అధికారి**

వికారాబాద్, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): గనులను ఈ-వేలం వేసే విధానానికి ఇంకా మోక్షం లభించలేదు. ప్రస్తుతం కొనసాగుతున్న లీజు విధానానికి స్వస్తి చెప్పి ఈ-వేలం విధానాన్ని తీసుకొచ్చేందుకు జిల్లా గనుల శాఖ అధికారులు కసరత్తు పూర్తి చేసినా ప్రభుత్వ నిర్ణయం మాత్రం పెండింగ్‌లోనే ఉన్నది. ఇప్పటికే రంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా గనుల ఈ-వేలం విధానాన్ని అమలు చేస్తున్నారు. వికారాబాద్ జిల్లాలోనూ గనులున్న ప్రాంతాలకు సంబంధించిన డీజీపీఎస్ మ్యాపులను అధికారులు సిద్ధం చేయడంతోపాటు రెవెన్యూశాఖ నుంచి ఎన్‌వోసీలను కూడా సేకరించారు. లీజుకిచ్చే పద్ధతితో ప్రభుత్వానికి రూ.కోట్లలో నష్టం వస్తున్నదని భావించిన అధికారులు ఈ-వేలం విధానంతో గనుల తవ్వకాలకు అనుమతులు మంజూరు చేసేలా ప్రభుత్వానికి రెండు నెలల క్రితమే ప్రతిపాదనలు అందజేశారు. అయితే ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడంతో ఇంకా గనుల తవ్వకాలు లీజు విధానంలోనే సాగుతుండడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం చేకూరుతున్నది. మైనింగ్ వ్యాపారులు కేవలం పది ఎకరాలను లీజుకు తీసుకొని పక్కన ఉన్న ప్రభుత్వ భూముల్లోనూ అక్రమంగా మైనింగ్ తవ్వకాలు జరుపుతున్నారు. ఇలా వందల ఎకరాల్లో ఎలాంటి అనుమతుల్లేకుండానే అక్రమంగా గనుల తవ్వకాలకు పాల్పడుతున్నారు. అయితే గత రెండేండ్లుగా జిల్లా వ్యాప్తంగా వెయ్యికిపైగా దరఖాస్తులు రాగా సంబంధిత దరఖాస్తులన్నీ పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ-వేలం విధానంతో నిర్ణీత సమయానికి నిక్షిప్తమైన గనుల తవ్వకాలకు మాత్రమే అనుమతులను మంజూరు చేస్తారు కాబట్టి పెండింగ్‌లోనే ఉంచారు. అయితే అటు లీజుకు తీసుకున్న మైనింగ్ వ్యాపారులు గడువు పూర్తైన తవ్వకాలు జరుపుతూ ప్రభుత్వానికి భారీగా నష్టాన్ని కలిగిస్తున్నారు.



### కొనసాగుతున్న అక్రమ తవ్వకాలు..

జిల్లాలో జోరుగా అక్రమ గనుల తవ్వకాలు జరుగుతున్నాయి. తాండూరు నియోజకవర్గంలో నాపరాయి, సుద్ద గనులు, ఎర్రమట్టిని.. వికారాబాద్ నియోజకవర్గంలో ఎర్రమట్టి, కంకర గనులను అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. తాండూరు మండలంలోని మల్కాపూర్, కోటబాసుపల్లి, ఓగిపూర్ గ్రామాల్లో నాపరాతి నిక్షేపాలు విస్తరించి ఉన్నాయి. మల్కాపూర్, కోటబాసుపల్లి గ్రామాల పరిధిలో సు మారు 330 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నది. రెవె న్యూ, మైనింగ్ అధికారుల నిర్లక్ష్యంతో ఈ భూము ల్లో ఎక్కువగా అక్రమ దందా సాగుతున్నది. ఎవరైనా ఫిర్యాదు చేస్తే, తుతూమంత్రంగా అక్కడికెళ్లి చిన్న, చిన్న యంత్రాలను సీజ్ చేసి వస్తున్నారనే ఆరోపణలున్నాయి.

కొంతమంది పట్టాభూముల్లో లీజు పొంది, పక్కనే ఉండే ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని తవ్వకాలు జరుపుతున్నారు. అం తేకాకుండా చాలావరకు లీజు గడువు ముగిసినప్పటికీ అక్రమంగా నాపరాయితోపాటు గనుల తవ్వకాలు జరుపుతూ ఖజానాకు నష్టం చేస్తున్నారు.

### వికారాబాద్ అభివృద్ధికి
# సమష్టిగా కృషి చేయాలి

- శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్
- పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు అధికారులతో సమీక్ష


సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

వికారాబాద్, డిసెంబర్ 19 : వికారాబాద్ జిల్లా అభివృద్ధికి అధికారులు సమష్టిగా కృషి చేయాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ శాసనసభ మందిరంలోని కాన్ఫరెన్స్‌హాల్‌లో పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి, అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ, ఇతర జిల్లా అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేయాలని..ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. జిల్లాలో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని కాపాడాలని.. ఇందుకు ఆర్డీవోలు చర్యలు తీసుకొని నివేదికలు సమర్పించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లను బాగు చేయాలన్నారు. మిషన్ భగీరథ తాగునీరు జిల్లాలోని అన్ని గ్రామాలకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలన్నారు. అనంతరం కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లాను అభివృద్ధిలో ముందుంచుతామన్నారు. ఈ సందర్భంగా దిశ, దశను నిర్దేశించిన స్పీకర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు పరిగి, తాండూరు ఎమ్మెల్యేలు కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు బొకే, శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## మత్తుపదార్థాలు కలిగి ఉంటే కఠిన చర్యలు
### వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి



వికారాబాద్, డిసెంబర్ 19 : గంజాయి, మత్తుపదార్థాలు కలిగి ఉన్న, సేవించినా.. పండించినా కఠిన చర్యలు తప్పవని వికారాబాద్ ఎస్పీ కోటిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలందరూ సహకరించాలన్నారు. జిల్లాలో ఎవరికైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాల రవాణా, వ్యాపారం, సేవించే వ్యక్తులు, పండించే వారి గురించి సమాచారముంటే జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులకు ఫిర్యాదు చేయొచ్చని వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇన్‌చార్జి ఎస్ఐని 8712583483 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

# యువజనోత్సవాలకు వేళాయె..

- ఈనెల 22న జిల్లాస్థాయిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్న జిల్లా యువజన, క్రీడా శాఖ
- అంతరించిపోతున్న ప్రాచీన కళలకు జీవం పోసేందుకు 9 విభాగాల్లో పోటీల నిర్వహణ
- ఎంపికైన కళాకారులు రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం
- సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో ఉత్సవాలు

రంగారెడ్డి, డిసెంబర్ 19 (నమస్తే తెలంగాణ): ఆధునిక యుగంలో అంతరించిపోతున్న ప్రాచీన కళలకు ప్రాణం పోసేందుకు జిల్లా యువజన, క్రీడాశాఖ కృషి చేస్తున్నది. జిల్లా స్థాయిలో యువజన ఉత్సవాలను నిర్వహిస్తున్నది. ఇందుకు జిల్లాలోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియం వేదిక కానున్నది. ఈనెల 22న ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటల వరకు 9 విభాగాల్లో ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన కళాకారులు రాష్ట్రస్థాయిలో ఆ తర్వాత జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది.

### యువ కళాకారులకు మంచి అవకాశం..

27వ జాతీయ యువజనోత్సవాల సందర్భంగా ఈ ఏడాది జిల్లాస్థాయిలో నిర్వహిస్తున్న ఉత్సవాలు యువ కళాకారులకు మంచి అవకాశం వంటిది. 15 ఏండ్ల నుంచి 29 ఏండ్ల లోపు వయసు కలిగిన వారికి ఇందులో పాల్గొనే అవకాశం ఉంటుంది. జానపద సంగీతం(గ్రూప్), జానపద సంగీతం, జానపద నృ త్యం(గ్రూప్), జానపద నృత్యం, కథ రచన, పోస్ట ర్ మేకింగ్, వక్తృత్వ, ఫొ టోగ్రఫీ తదితర విభాగా ల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో ఎంపికైన కళాకారులు వచ్చే ఏడాది జనవరిలో జరుగనున్న జాతీయ స్థాయి యువజనోత్సవా ల్లో పాల్గొనేందుకు అవకాశం కలుగుతుంది. దేశ భక్తి, సందేశాత్మకంగా ఉండే అంశాలను ఎంచుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి కోరుతున్నారు.

dysorangareddy@gmail.com
mailto:dysorangareddy@gmail.com
మెయిల్‌కు పంపించాలన్నా రు. ఇతర వివరాలకు సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలోని క్రీడల కార్యాలయాన్ని, సెల్ నంబర్లు 9848364143, 9849909077ల ను సంప్రదించాలన్నారు.